క్యాంపస్ ఇంటర్వ్యూలో 15 మంది ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రగతి మహిళా డిగ్రీ కాలేజీలో చదువుతున్న 15 మంది విద్యార్థినులు క్యాంపస్ ఇంటర్వ్యూ లలో ఎంపికయ్యారని ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ నూతలపాటి పూర్ణచందర్రావు తెలిపారు. బుధవారం కాలేజీ ఆవరణలో ఎంపికైన విద్యార్థినుల అభినందన కార్యక్రమం జరిగింది. ప్రగతి విద్యాసంస్థల ఎజిఎం సాధినేని అనిల్ బాబు మాట్లాడుతూ పిఠాపురంలో జరిగిన హాఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో డిగ్రీ మూడో సంవత్సరం చెందిన 15 మంది విద్యార్థినులు డైకిన్, క్రాప్ వన్, జీజే సొల్యూషన్స్ కంపెనీలలో ప్లేస్మెంట్స్ సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎఓ సిహెచ్ఆర్.సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ జి.నరేష్, అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించారు.

సమస్యలపై ప్రభుత్వం కాలయాపన

- ఆందోళన బాట పట్టిన ఎపిఎన్జిఒలు
- అపరిష్కృతంగా ఉద్యోగుల డిమాండ్లు
- 27న 'చలో విజయవాడ'కు పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉద్యోగుల పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఉద్యోగ సంఘాలతో మంత్రుల బృందం చర్చలు జరిపినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే సమస్యలకు పరిష్కారం చూపకపోతే సమ్మె బాట పడతామని ఎపి ఎన్జిఒలు చర్చలు సందర్భంగా హెచ్చరించారు. పెండింగ్ డిఎలు, రిటర్మెంట్ బెనిఫిట్స్తోపాటు ఐఆర్, మధ్యంతర భృతిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ఉద్యోగులు ఐక్యకార్యాచరణతో ఉద్యమానికి నాంది పలికారు. ఈ నెల 14 నుంచి దశలవారీగా ఆందోళనలకు శ్రీకారం చుట్టారు.

జిల్లాలో సుమారు 18 వేల మంది ఉపాధ్యాయులు, 22 వేల మంది ఎన్జిఒలు, 5 వేల మంది నాలుగో తరగతి ఉద్యోగులు ఉన్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం వారు పోరు బాట పట్టారు. ప్రభుత్వ తీరుపై ఉద్యోగుల అసంతృప్తితో ఉన్నారు. గత నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలపై స్పందించకపోతే సమ్మె చేసేందుకు వెనుకాడబోమని గతం నుంచి హెచ్చరిస్తున్నామని నాయకులు తెలిపారు.

11వ పిఆర్సి బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదు. పిఎఫ్ సొమ్ము సకాలంలో అందక ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దాచుకున్న సొమ్ము సైతం సరైన సమయానికి తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఒకటో తేదీన జీతం, పించన్ వస్తాయన్న నమ్మకం పోయిందని వారు నిట్టూర్చుతున్నారు. కావునా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగులకు ఇంటిరియం రిలీఫ్ 30 శాతం ఇవ్వాలని, జిఐఎఫ్, ఎపి జిఐఎల్, సరెండర్ లీవ్లు, పెండింగ్లో ఉన్న కరువు భత్యంలు, పిఆర్సి అరియల్స్ క్లియర్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పెన్షన్ అడిషనల్ క్వాంటమ్లో ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే తొలగించి, పూర్తి స్థాయిలో పెన్షన్ దారులకు చెల్లింపులు చేయాలని కోరుతున్నారు. ఉద్యోగులకు కార్డురహిత, పూర్తిస్థాయి వైద్య సౌకర్యం ఈహెచ్ఎస్ ద్వారా కల్పించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులర్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని, అవుట్ సోర్సింగ్లో పనిచేసే ఉద్యోగులకు రైస్ కార్డ్స్, ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్లలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి ప్రతి నెల మొదటి రోజునే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వంపై పోరుకు సిద్ధమంటూ ఐక్యతను చాటుతున్న ఎన్జిఒ సంఘ నాయకులు

27న చలో విజయవాడ

ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకోకుంటే ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో అన్ని కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇచ్చారు. ఈ నెల 15న మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియజేస్తారు. 16, 17న తాలూకా స్థాయిలో ర్యాలీ, ధర్నా, 20న ఉమ్మడి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ల వద్ద ధర్నా, 21 నుంచి 24 వరకు అన్ని జిల్లాల్లో పర్యటన, 27న ఛలో విజయవాడ నిర్వహిస్తామని సంఘం నేతలు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఎలాంటి సమాధానం రాకపోతే మెరుపు సమ్మెకు దిగుతామని ఉద్యోగ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

ఉద్యమం ఉధృతం

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తీవ్ర స్థాయిలో ఉంది. చర్చలు జరిపినా సర్కారు పట్టించుకోకపోవడం దుర్మార్గం. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఆందోళనలను విరమింప జేయాలి. లేకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.

జి.రామ్మోహన్, చైర్మన్, ఎపి జెఎసి, ఎపి ఎన్జిఒ సంఘం, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

అర్హులందరికీ ఓటు హక్కు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా తెలిపారు. బుధవారం కలెక్టరేట్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా-2024లోని అంశాలు, మార్పులు చేర్పులు, 18-19 మధ్య వయసున్న యువత ఓటు నమోదు, పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు, ఈ -ఎపిక్ కార్డుల పంపిణీ, కౌంటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, ఈవిఎం, వివిప్యాట్ల ద్వారా ఓటింగ్ విధానంపై అవగాహన వంటి అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించారు. కాకినాడ పార్లమెంటు స్థానంతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. ఓటు హక్కు నమోదు నిరంతరం కొనసాగే ప్రక్రియన్నారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. ఓట్ల తొలగింపులో ఎటువంటి అపోహలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 20 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ లైవ్ విధానంలో పోలింగ్ను నిర్వహిస్తామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఒ డి.తిప్పేనాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు (వైసిపి), గదులు సాయి బాబా(టిడిపి), సబ్బారపు అప్పారావు(బిఎస్పి), కె.వీరబాబు(సిపిఎం), కాళ్ళూరి కృష్ణమోహన్(ఆప్), పెద్దిరెడ్డి రవికిరణ్ (బిజెపి), కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి ఎం.జగన్నాథం, పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకుందాం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ర్యాలీకి జెండా ఊపి ప్రారంభిస్తున్న నిర్వాహకులు

తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సాయి బాలాజీ బిఇడి కళాశాల కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ, యుటిఎఫ్ నేత మెతకాని రాంబాబు సూచించారు. బుధవారం నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు సామాన్యుని చేతిలో వజ్రాయుధమని, దానిని పతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. తమ ఓటు దేశ దిశ నిర్దేశాలను శాసిస్తుందని ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు. అనంతరం బాలాజీ సౌక్ సెంటర్ మీదుగా మెయిన్ రోడ్డు, పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఉద్దగిరి సోమరాజు, విఎస్ ఆస్మాండ్ మాస్టర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.రాజు, సుంకర హైమావతి, కె.రాజమోహన్ పాల్గొన్నారు.

మార్చి 1 నుంచి సమ్మె తప్పదు

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాల్లో ఆందోళన చేపడుతున్న స్పందన రావడం లేదని, మార్చి 1 నుంచి సమ్మెలోకి వెళ్తామని జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ స్పష్టం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో శానిటేషన్ వర్కర్స్ చేపట్టిన ఆందోళన బుధవారం నాటికి 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో జరిగిన రెండో దఫా చర్చల్లో ఎటువంటి ఫలితం రాలేదన్నారు. అందువల్ల ఆందోళనను తీవ్రతరం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారులు జోక్యం చేసుకుని తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఆసుపత్రి మాతాశిశు విభాగం వద్ద నుంచి ఒపి విభాగం వరకూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారికి వినతి పత్రం అందించారు. ఫిబ్రవరి 29 వరకు విధులకు ఆటంకం లేకుండా ఆందోళన కొనసాగిస్తామని, మార్చి 1 నుంచి ఎమర్జెన్సీ విభాగాలు మినహాయించి సమ్మె చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, చంద్రకళ, కుమారి, అరుణ, కృష్ణవేణి, బి.శ్రీకాంత్, ఎం.రవి, శ్రీనివాస్, వసంత్, జనార్ధన్, కోటి, నరేంద్ర, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్ శానిటేషన్ కార్మికుల ర్యాలీ

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ లక్ష్మణరావు

బ్యాంకుల వద్ద అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - గండేపల్లి

బ్యాంకుల వద్ద జరిగే చోరీల పట్ల బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఐ లక్ష్మణరావు సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బ్యాంక్ మేనేజర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉత్తరకంచిలో బ్యాంకు దోపిడీ జరిగిన విషయం తెలిసిందేనని, అందువల్ల ప్రతిఒక్క బ్యాంక్ మేనేజర్ బ్యాంకు వద్ద గల భద్రతకు సంబంధించిన అంశంపై దృష్టి సారించాలని సూచించారు. ముందు జాగ్రత్తల్లో భాగంగా బ్యాంకుల చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని సలహా ఇచ్చారు. బ్యాంకుకు ఉన్న కిటికీలకు భద్రతతో కూడిన ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేసి పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేరే రాష్ట్రాల నుంచి బ్యాంకుకు వచ్చిన వారి పట్ల అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. అనుమాన స్పదంగా వ్యవహరించే వ్యక్తుల సమాచారాన్ని తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. భద్రత విషయంలో రాజీ పడకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఎన్.రామ కృష్ణ, స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ రమేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ బరోడా తదితర బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

16న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

-ట్రాన్స్పోర్ట్ యూనియన్ నేత లక్ష్మయ్య పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న ట్రాన్స్పోర్ట్ సమ్మెను కార్మిక, కర్షకలోకం జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ది కాకినాడ మినీ గూడ్స్ లారీ అండ్ వేన్ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి అధ్యక్షతన ట్రాన్స్పోర్ట్ కార్మికుల జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతీ డ్రైవరు వాహనం కదిలించేటప్పుడు తమ ఇష్టదైవాన్ని ప్రార్థించి సురక్షితంగా ఇంటికి చేరాలని కోరుకునే మొదటి వ్యక్తిని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే మొత్తం ప్రమాదాల్లో రెండు శాతం ప్రమాదాలు 67 శాతం జాతీయ రహదారుల్లోనే జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల విస్తరణను యుద్ధప్రాతిపదికపై నిర్మించాల్సి పోయి ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేయడం దారుణమన్నారు. జాతీయ రహదారిపై ఎక్కడా డ్రైవర్లకు విశ్రాంతి సదుపాయం ఏర్పాటు చేయకుండా ప్రమాదాలను నివారించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. నేషనల్ పర్మిట్లు కలిగి రాష్ట్రాలు దాటివెళ్లే రవాణా వాహనాలకు ఇద్దరు డ్రైవర్లు ఉండాలనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం తొలగించి ప్రమాదాలు పెరగడానికి కారణమవుతుందని విమర్శించారు. ప్రతీ 100 కిలోమీటర్లకు 28 యూటర్న్లు జాతీయ రహదారులపై ప్రభుత్వమే ఏర్పాట్లు చేసి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకి జరిగిన లాంటి ప్రమాదాలు పెరగడానికి కారమవుతుందని ధ్వజమెత్తారు. దేశంలో అతి పెద్ద ప్రమాదమైన జబ్బార్ ట్రావెల్స్ ఘటనలో కారణాలను విశ్లేషిస్తూ ఐపిఎస్ అధికారి ఇచ్చిన నివేదికలో తీసుకోవాల్సిన చర్యలు ఇప్పటి వరకు తీసుకోకుంటే ప్రమా దాల నివారణ ఎలా సాధ్యమని నిలదీశరు. ప్రపంచంలో ఎక్కడా ఇంత దారుణమైన జరిమానాలు విధించటం లేదని, వ్యక్తి ఆదాయాన్ని బట్టి జరిమానాలు విధించే శాస్త్రీయ పద్ధతులు పాటించకుండా బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు ఫిబ్రవరి 16 దేశవ్యాప్తంగా జరిగే ట్రాన్స్ పోర్ట్ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో వివిధ ట్రాన్స్పోర్ట్ ఓనర్స్ అసోసియేషన్, ఆటో యూనియన్స్ ప్రతినిధులు బొగ్గ సత్యనారా యణ, తాతపూడి మూర్తి, వై నాగ రాజు, గుండుబోగుల శ్రీను, పెండెం సత్యనారాయణ, రెడ్డిపల్లి రమేష్, ఎలుగుబంటి లక్ష్మీనారాయణ, తులసి ప్రసాద్, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** స్థానిక లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు పాకలపాటి సోమరాజు, రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదం జరిగి ఎవరైనా మృతి చెందితే డ్రైవర్కు పదేళ్లజైలు, రూ.10 లక్షల జరిమాని విధించేలా చట్టం చేయడం దారుణమన్నారు. ఈ చట్టం వల్ల ట్రాన్స్పోర్ట్ కార్మికుల తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటారని అన్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.సత్యనారాయణ, ఎస్.వెంకటేష్, బి.సురేష్, డి.చిన్నారావు, షేక్ సత్తార్, ఎస్.శ్రీనివాసరావు, ఆర్.నవీన్, బి.వీరబాబు, ఎన్ శ్రీనివాస్, పి.రామకష్ణ, బి.శివ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ట్రాన్స్పోర్ట్ యూనియన్ జాతీయ నేత లక్ష్మయ్య

16న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమ్మె

బిఎస్ఎన్ఎల్ సంస్థను ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చింది. భోజన విరామ సమయంలో కాకినాడ మెయిన్ రోడ్డులోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఉమామహేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ఆధునీకరణకు ప్రభుత్వ నిబంధనలు ఆటంకంగా ఉన్నాయని అన్నారు. ఇందుకు నిరసనగా ఫిబ్రవరి 16 జరిగే దేశవ్యాప్త ఒకరోజు సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల తోపాటు బిఎస్ఎన్ఎల్ సేవలు పొందే ప్రజానీకం కూడా సమ్మెకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కె.శివప్రసాద్, మహిళ విభాగం నాయకురాలు డి.జగదీశ్వరి, కుడిపూడి ఉమమహేశ్వరరావు, కె.ప్రభాకరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ పాల్గొన్నారు.

దుంప తోటల పరిశీలన

దుంప చెట్లను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం బుధ వారం స్థానిక దుంప పరి శోధన కేంద్రాన్ని, మండల పరిధిలోని కట్టమూరు, రాయ భూపాలపట్నం గ్రామాల్లోని కర్ర పెండలం దుంప తోట లను, చిలకడ దుంప తోట లను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిటిసిఆర్ఐ కేరళ డైరెక్టర్ డాక్టర్ బి బైజు, ఆర్సిసిటిసిఆర్ఐ భువనేశ్వర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. నెడుం బెజియన్, డాక్టర్ జగన్నాథం, కొవ్వూరు ఉద్యాన పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.రామా నందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగులో ఉన్న చిలగడ దుంప, కర్ర పెండలం రకా లను, పంటలలో చేపడుతున్న పరిశోధనలను పరిశీలించారు. అనంతరం ఆర్.బి పట్నం, కట్టమూరు గ్రామాల్లో దుంప తోటలను పరిశీలించారు. దుంప చేలకు సంబంధించి ఎర్ర నల్లి, పిండి నల్లి, మొజాయిక్ తెగుళ్ల గురించి దుంప రైతులతో చర్చించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.జానకి, మండల ఉద్యాన అధికారి ఎన్ సుజాత, విహెచ్ఎలు చిలకమ్మ, విజయ. దుర్గ, సత్తిబాబు, జ్యోతి, మల్లిక, దివ్య, కర్ర పెండలం దుంప రైతులు పాల్గొన్నారు.

చలమలశెట్టికి ఘన స్వాగతం

అన్నవరంలో వైసిపి కార్యకర్తలతో చలమలశెట్టి సునీల్, వరుపుల సుబ్బారావు

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ పార్లమెంటు నియో జకవర్గ వైసిపి ఇన్ఛార్జ్గా నియమితులైన చలమశెట్టి సునీల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా వైసిపి శ్రేణులు ఘనగా స్వాగతం పలికారు. **గండేపల్లి** చలమలశెట్టి సునీల్కు జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు మురారి గ్రామంలో ఘనంగా స్వాగతం పలికారు. ఎంపిపి చెలగల దొరబాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్గంపేటకు వచ్చారు.రాబోయే ఎన్ని కల్లో కాకినాడ పార్లమెంటు నియోజక వర్గంలోని అన్ని స్థానాల్లో వైసిపి విజయం సాధించేందుకు కృషి చేద్దామని నియోజకవర్గ ఇన్ఛార్జ్ చలమలశెట్టి సునీల్ అన్నారు. **జగ్గంపేట** చలమలశెట్టి సునీల్కు జగ్గంపేటలో వైసిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంటుకు గతంలో నేను పోటీ చేసి ఓడిపోయిన, సిఎం జగన్ నన్ను పిలిచి పోటీ చేయమని చెప్పడం జరిగిందన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజల అభిమానమే నన్ను మరోసారి పోటీ చేయిస్తుందన్నారు. వై నాట్ 175 లక్ష్యంగా పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీలను గెలుచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఒమ్మి రఘురామ్, అత్తలూరి సాయిబాబు పాల్గొన్నారు. **అన్నవరం** కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జ్ చలమలశెట్టి సునీల్కు ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఘన స్వాగతం లభించింది. ఎర్రవరం చేరుకున్న ఆయనకు వైసిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఇన్ఛార్జ్గా నియమితులై తొలిసారిగా అన్నవరం సత్యనారాయణ స్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ దేశంలో ఏ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేయని పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాల్లోనూ వైసిపి విజయం సాధించడం ఖాయమని అన్నారు. తన పార్లమెంట్ నియోజకవరగంలోని అన్ని అసెంబ్లీల్లోనూ వైసిపి అభ్యర్థులు భారీ ఆధిక్యతతో విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వరవుల సూరిబ్బాబు, అన్నవరం సర్పంచ్ ఎస్. కుమార్ రాజా, బలువు రాంబాబు, దడాల సతీష్, కొండపల్లి అప్పారావు, కొల్లు బాబురావు, ఎస్.రాము పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఇప్పటికిప్పుడు చట్టం చేయడానికి మీరేమైనా అదానీ..అంబానీలాంటి కార్పొరేట్లు అనుకుంటున్నారా..?

శిథిల కల్వర్టు..ప్రమాదాలకు తొలిమెట్టు ..

ప్రమాదభరితంగా ఉన్న కల్వర్టు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట నీలమ్మ చెరువు సమీపాన తోట గోపాలకృష్ణ మున్సిపల్ ఉన్నత పాఠశాలకి వెళ్ళే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు శిథిలమై ఏళ్ళు గడుస్తున్న అధికారులు పట్టించుకున్న దాఖలాలు కన్పించడం లేదు. ఈ కల్వర్టు వద్ద రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనదారులు ప్రమాదాల భారిన పడి గాయాలపాలౌతున్నారు. గత మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒక వృద్ధుడు తీవ్రగాయాల పాలయ్యాడు. స్థానికులు అతనిని ఆసుపత్రికి తరలించారు. ఇలా ఏదో ఒక సమయంలో ఈ కల్వర్టు వద్ద ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కళ్లెదుటే ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు ఏమాత్రం చలించకపోవడం విశేషం. దీనికితోడు ఈ కల్వర్టుకు కూతవేటు దూరంలోనే మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ స్వగృహం ఉంది. నిత్యం ఈ రహదారిలోనే ఆమె రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అయినా శిథిలమైన కల్వర్టు వద్ద మరమ్మతు పనులు చేయించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు కల్వర్టు నిర్మాణం పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బాబుకు ఓటేస్తే పథకాలకు బ్రేకులే

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దాడిశెట్టి రాజా

ప్రజాశక్తి - కోటనందూరు

రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నింటికీ బ్రేకులు పడతాయని మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మండలంలోని అప్పలరాజుపేట గ్రామంలో జల జీవన మిషన్ పథకంలో రూ.63.23 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్ను బుధవారం ప్రారంభించారు. అలాగే పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలకు మేలు చేసిన వారికే ఓటు వేయాలని అన్నారు. మరోసారి వైసిపికి ఓటు వేస్తే రాష్ట్రం మరింత అభి వృద్ధి సాధిస్తుందని తెలిపారు. అదే టిడిపికి ఓటు వేస్తే ప్రస్తుతం అమలు అవు తున్న పథకాలన్నింటినీ నిలిపివేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లగుడు శ్రీనివాస్ , చింతకాయల చినబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజి, స్థానిక సర్పంచ్ నల్లమిల్లి సూర్యకుమారి, నల్లమిల్లి గోవిందు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధిలోని ఆమనీ ఆటో మొబైల్స్ గొడౌన్ సమీపంలో జాతీయ రహదారి పక్కన మురుగు కాలువలో ఎగుర్తు తెలియని మగ మతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించారు. సమాచారం అందుకున్న అమలాపురం తాలూకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుని వయస్సు 40 నుంచి 50 ఏళ్ల మధ్యలో ఉంటుందన్నారు. కేసు నమోదు చేశామని తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే 9440796562, 9440796525 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉప్పలగుప్తంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తంలో బుధవారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో కోలా సత్యవతికి చెందిన ఇల్లు దగ్ధమైంది. సత్యవతి ఇంటిలోని ఒక గదిలో ఇద్దరు పిల్లలతో నివసిస్తూ భోజనం హోటల్ నిర్వహిస్తుంది. తెల్లవారుజామున వంటగ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవించింది.సుమారు రూ.లక్ష ఆస్తినష్టం సంభవించింది. సమాచారం అందుకున్న ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మంటలను ఆర్పారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి

పటవల స్మశానవాటికకు సిసి రోడ్డు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పటవల ఎస్‌సి స్మశానవాటికకు వెళ్లే రహదారికి రూ. 6 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తన సొంత గ్రామానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. మిగిలిన హామీలు అమలుకు ప్రణాళికలు వేసుకున్నామన్నారు. వచ్చే మూడున్నర సంవత్సరాల పదవీ కాలంలో నెరవేర్చుతామన్నారు. సిసి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పినపోతు చినకామేశ్వరరావు, నాయకులు రాయుడు గంగాధర్, కాల వెంకటరమణ, కొప్పిశెట్టి వెంకట్, కొటికలపూడి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఖో - ఖో పోటీలకు ముస్తాబు

క్రీడాప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరిగే అంతర్ జిల్లాల ఖోఖో పోటీలకు సామర్లకోట సామర్లకోట జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ సిద్ధం అవుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ మెమోరియల్ 56వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సీనియర్స్ ఖో ఖో ఛాంపియన్‌షిప్ 2024 పురుషులు మరియు స్త్రీలకు నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్ లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పురుషుల విభాగంలో 14 సర్వీస్ ఎంప్లాయిస్ టీంతో కలిపి, మహిళల విభాగంలో 13 జిల్లాల జట్లు ఛాంపియన్‌షిప్ కోసం పోటీ పడనున్నాయి. ఈ టోర్నమెంట్‌కు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన శ్రీకాకుళం, విజయనగరం, వైజాగ్, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణ, గుంటూరు ప్రకాశం, నెల్లూరు, కడప కర్నూలు, చిత్తూరు అనంతపురం జిల్లాల పురుషుల మరియు మహిళల జట్లు పాల్గొననున్నాయి. ఇప్పటికే క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయగా, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాట్లు సమీక్షిస్తున్నారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి 60 మంది న్యాయ నిర్ణేతలు రానున్నారు.

మొండి బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపాలిటీలో మున్సిపల్ షాపుల మొండి అద్దె బాకాయిల వసూలు కు మున్సిపల్ రెవెన్యూ అధికారులు ప్రత్యేక డ్రైవ్‌ను బుధవారం నిర్వహించారు. పట్టణ పరిధిలో ఉన్న స్టేషన్ సెంటర్, బళ్ళ మార్కెట్ సెంటర్లలో షాపుల అద్దె బకాయిలు లక్ష రూపాయలు దాటిన యాజమానుల నుంచి బకాయి సొమ్ము వసూలు చేసేందుకు నోటీసులు జారీ చేశారు. అలాగే పలు దుకాణాల నుంచి అద్దె బకాయిలను వసూలు చేశారు. అధిక మొత్తం బకాయిలు పడిన దుకాణాల యజమానులకు వాయిదాల పద్ధతిలో చెల్లింపులకు అవకాశం కల్పిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎంఎల్‌సి, కమిషనర్

ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిశోధనలపై అవగాహన పెంచుకోవాలని ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ , కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి పిలుపునిచ్చారు. స్థానిక సాలిపేట బాలికోన్నత పాఠశాలలో బుధవారం జరిగిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2022- 23 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లోని అంతర్గతంగా ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె. వెంకటరావు మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలతో విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ మాట్లాడుతూ ఇన్‌స్పైర్ అవార్డ్స్‌కు సుమారు 5440 నామినేషన్లు రాగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి 279, కాకినాడ జిల్లా నుంచి 132 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన ప్రాజెక్టులకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా రూ.10 వేలు చొప్పున ప్రోత్సాహకాన్ని అందిస్తారని చెప్పారు. జిల్లాస్థాయిలో ఎంపికైన ప్రాజెక్టుల నుంచి సుమారు 13 మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు వివరించారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కోసం నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిధి బెనర్జీ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎల్.గణేష్‌బాబు, జిల్లా సైన్స్ అధికారి ఎంఎస్.వినీల్, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

16న జరిగే బంద్‌ను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పిఠాపురంలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 16న జరుగుతున్న దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేద్దా మని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సంఘాల భవనం వద్ద బుధవారం బంద్‌కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వళ్ళు రాజుబాబు మాట్లా డుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగించిందని అన్నారు. 16న జరిగే దేశవ్యాప్త బంద్‌లో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అత్తిలి బాబురావు, ఎలిపే నాగేశ్వరరావు, దుప్పి అదృష్టదీపుడు, మంద నక్క తణుకు రాజు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, పాల్గొన్నారు. **పిఠాపురం** మండలంలోని పి.తిమ్మాపురం గ్రామంలో గ్రామీణ బంద్ ప్రచార కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి కె.సింహాచలం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఊబ బుల్లబ్బాయి, కాల్దారి రాఘవ, నాయకులు బత్తుల నాగరాజు, మడికి చిరంజీవి, పాప, రాజ్యలక్ష్మి, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు మండలాల్లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. **కిర్లంపూడి** స్థానిక విజ్ఞాన భారతి పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని సరస్వతి దేవికి పూజా కార్యక్రమం నిర్వహించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. స్థానిక ఉత్తర వీధిలో గల విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వాహకులు బలుసు సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో అక్షరా భ్యాసాలు చేపట్టారు. స్థానిక ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ ప్రకాష్, డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ దంపతుల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీగౌరి, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్థానిక గణపతి నగరం మెహర్ కాంప్లెక్స్ సెంటర్లోని గణపతి ఆలయంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ తనయుడు నిమ్మకాయల రంగనాగ్, టిడిపి నాయకులు అడబాల కుమార స్వామి, కంటే జగదీష్ మోహన్, నిమ్మకాయల కిరణ్ పాల్గొన్నారు. **ప్రత్తిపాడు** మండలంలోని ఒమ్మంగి శ్రీభారతి విద్యానికేతన్‌తో బుధవారం 425 మంది చిన్నారులకు సామూహిక విద్యాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ సుంకరవీరబాబు, స్కూలు సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** మండలంలోని రమణయ్యపేట పంచాయతీలో దండుపొంత అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ లక్ష్మి, సూపర్‌వైజార్ మార్తమ్మ, ఎడబ్ల్యుడబ్ల్యుసి హెచ్.భవాని, అంగన్‌వాడీ కార్యకర్త యు.రాజేశ్వరి పాల్గొన్నారు.

కిర్లంపూడిలో అక్షరాభ్యాసం చేపిస్తున్న తల్లులు

సామర్లకోటలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేపిస్తున్న తల్లులు

వీరజవాన్లకు ఘన నివాళి

ఆదిత్య కళాశాలలో కొవ్వొత్తులు వెలిగించి నివాళర్పిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - పెద్దాపురం, కాకినాడ

2019 ఫిబ్రవరి 14న పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలర్పించిన అమర వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం మండలంలోని చంద్రమాంపల్లి గ్రామ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, పులపా గంగాధర్, రేలంగి బుజ్జి, మొయిళ్ళ కృష్ణమూర్తి, తుమ్మల నాని, ఎగ్గాడ శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడుతూ వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. అనంతరం క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్య నారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒలు టి.తేజేశ్వర రావు, ఎల్.దివాకర రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MUPPIDI THERESAMMA** (New Name), W/o. MUPPIDI SURYA RAO, Previously Called **MUPPIDI SAROJINI** (Old Name), Hindu, Female, aged 70 years, Resident of Door No. 13-12-105, Indira Nagar, Nidadavole, East Godavari District - 534 301, Andhra Pradesh. I have changed my name from **MUPPIDI SAROJINI** (Old Name) to **MUPPIDI THERESAMMA** (New Name). Hence after all my documents and correspondence will be continue with my new name **MUPPIDI THERESAMMA.**

పోస్టల్ పాస్‌బుక్ పోయినది

ది. 14-02-2024 ధర్మాడి వెర్రమ్మ, భర్త: మీరయ్య (లేటు), ముమ్మిడివరం మండలం, లంకా ఆఫ్ ఠానేలంక పంచాయతి, కూనలంక గ్రామ వాసిని. మాది గోదావరి పరివాహక ప్రాంతం. ఇటీవల వచ్చిన వరదలకు మా ఇల్లు నీట మునిగిపోయింది. అందులో **ఎస్‌బి 3430048789** నెం. గల పోస్టల్ పాస్‌బుక్ పోయినది. దీనిపై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి ఉన్నాను. కావున నాకు సంబంధిత శాఖ వారు డూప్లికేట్ పాస్‌బుక్ ఇప్పించవలసిందిగా కోరుచున్నాను.

ధర్మాడి వెర్రమ్మ, భర్త: మీరయ్య (లేటు)
ముమ్మిడివరం మండలం
లంక ఆఫ్ ఠానేలంక, కూనలంక
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9603086880

ఎంఇఒకు ఘన సత్కారం

ప్రజాశక్తి - కరప

ఎంఇఒను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్తమ అవార్డును అందుకున్న మండల విద్యాశాఖ అధికారిని కొప్పుల బుల్లి కృష్ణవేణిని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ చంద్రన్న సమావేశ భవనంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పాల్గొని మాట్లాడారు. కష్టపడి పని చేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని కృష్ణవేణి నిరూపించారని అన్నారు. ఈ సందర్భంగా ఆమెను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వై.సుబ్బారావు ఎంపిపి శ్రీలక్ష్మి, సర్పంచ్ ఆశాజ్యోతి, ఉపాధ్యాయులు అలీం, శివప్రసాద్, సాయిమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీరు అందించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎండిపోతున్న పొలాలు

మండుతున్న ఎండలకు వరి పంట ఎండిపోతున్నాయని, అవసరమైన సాగునీటిని సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. మండలంలోని జి.వేమవరం, గండివారిపాలెంకు చెందిన రైతులు పుణ్యమంతుల సత్తిబాబు, గండి ఆనంద్, గండి ఏడుకొండలు, శ్రీరాములు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ గొర్రిపూడి నుంచి జి. వేమవరం వచ్చే పంట కాలువకు పూర్తిస్థాయిలో సాగునీరు రావడం లేదనాఏనరు. దీనివల్ల వందలాది ఎకరాల్లో మొలక దశలోనే పంట పొలాలు బీటలు వారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రిపూడి ఎత్తిపోతల పథకం ఉన్నప్పటికీ అది నిరుప యోగంగా మారిందని అన్నా రు. నీటి ఎద్దడి సమయంలో ఎత్తిపోతల పథకం ద్వారా అదనంగా జి.వేమవరంకు సాగునీరు తరలించేవారని గత మూడు సంవత్సరాలుగా ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేపట్టలేదన్నారు. దీంతో సాగునీటికి మరింత ఇబ్బందికర పరిస్థితి వచ్చిందన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు దృష్టి సారించి పంట పొలాలకు సాగునీటిని అందించాలని వారు కోరారు.

సవరణ

నా PASSPORT లో నా తండ్రి పేరు **BIKKINA VEERA VENKATA SATYANARAYANA** బదులుగా **BIKKINA VENKATA SATYANARAYANA** గా తప్పు వచ్చినది. ఇకపై అన్ని లావాదేవీలలో **BIKKINA VEERA VENKATA SATYANARAYANA** గా ఈ సవరణ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియ జేయుచున్నాను.

నా PASSPORT వివరములు:
BIKKINA JAGADISH CHOWDARY
Passport No: K9236582
Fill No: VS05W1000925912
Issue Date: 04-01-2013
Visakhapatnam

BIKKINA JAGADISH CHOWDARY
Aadhar No: 2946 2133 0606
1-204, Main Road, Chodavaram - 533255
Ramachandrapuram Mandal
Dr. B.R.Ambedkar Konaseema Dist., A.P.
Cell: 9573826666

అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి - అన్నవరం

పాలకమండలిలో మాట్లాడుతున్న ఇఒ

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం వివిధ అభివృద్ధి పనులకు పాలకమండలి సమావేశం ఆమోదించింది. బుధవారం కొండపైన దేవస్థానం చైర్మన్ రాజా ఐవి.రోహిత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇఒ కె.రామచంద్రమోహన్ పాలన మరియు వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన 27 అంశాలను సభ్యుల ఆమోదానికి ప్రవేశపెట్టారు. వన దుర్గ మార్గ రహదారికి రూ.26 లక్షల వ్యయంతో గాబిన్ వాల్ నిర్మాణ పనులకు, అలాగే రూ.6.30 లక్షల వ్యయంతో సిఆర్ఒ కార్యాలయం నుంచి వెళ్లే రహదారి మూడో మలుపు వరకు డ్రైన్ మరియు మట్టి ఫిల్లింగ్ చేయడానికి, టెక్ వుడ్‌తో కొత్తగా తయారుచేసిన స్వామి ప్రచార రథం ఉంచేందుకు, కొండ దిగువన ఆర్యవైశ్య సత్రం ఎదురుగా గల దేవస్థానం స్థలంలో షెడ్డు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ పిఎస్.రాజు, ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రికల్ అధికారులు, వివిధ విభాగాల ఎఇఒలు, ట్రస్ట్ బోర్డు గుమస్తా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రజల ముంగిట ప్రభుత్వ సేవలు

సమావేశంలో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజల ముంగిటకే వచ్చాయని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని కట్టమూరు గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయం - 2 భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ పనికైనా వారాలు, నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వారన్నారు. సచివాలయ వ్యవస్థను, వాలంటీర్లను ఏర్పాటు చేయటం వల్ల ప్రజా సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. ఈ సభలో ఎడిఎ.దైవకుమార్, ఇఒపిఆర్‌డి రాజశేఖర్, ఎంపిటిసి సభ్యులు నల్లల సూర్యకుమారి, ఉప్పుటి ప్రసాద్, ఏలేటి అనంతలక్ష్మి, బండారు చంటిబాబు, మేడిద వెంకట రామారావు, పాల్గొన్నారు.

గొడ్డటిపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి - కరప

మండలంలోని గొడ్డటిపాలెం గ్రామంలో మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపనలో మహ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనుబాబు, గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతా ఈశ్వరరావు, ఎంపిపి శ్రీలక్ష్మి సత్తిబాబు, జడ్‌పిటిసి వై.సుబ్బారావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 222/2019

__బిట్వీన్:__
యలక నూకరాజు . . . వాది
__అండ్:__
పిళ్ళారిశెట్టి మధుబాబు . . . ప్రతివాది
__టు:__
__ప్రతివాది:__ Pillarisetty Madhu Babu, S/o Krishnarao, Hindu, aged about 50 years, business, residing at D.No.7-14-5/1, Manasa Ritz, Siddardha Nagar, Kakinada Urban, Kakinada- 533 003, East Godavari District.

__దావాసమను__

పై నెంబరు దావాను వాది రిజిస్ట్రి క్రయ చీటి చేయు నిమిత్తం, పురోణి ఆధారంగా ప్రతివాది పై దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు దావా సమను నిమిత్తం **__తే:12-03-2024 దీకి__** వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో **__ఉదయం గం 10-30 ని॥లకు__** హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలయ పరచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడం మగునని ఇందు మూలంగ తెలయపరచడమైనది.

లంక జగన్నాథం
అనకాపల్లి లంక పార్వతీశ్వర్
తే: 06-02-2024 అడ్వకేట్లు, అనకాపల్లి

పేరు సవరణలు

నా PASSPORT లో నా పేరు, నా భార్య, తల్లిదండ్రుల ఇంటి పేరు (SURNAMES) **NUNE** బదులుగా **NUNI** తప్పు వచ్చినది.

Name : **NUNE** Subbarao
Spouse : **NUNE** Satya Sunitha
Mother : **NUNE** Anantha Lakshmi
Father : **NUNE** Satyanarayana

ఇకనుండి పై విధముగా సవరించడం జరిగిందని ఈ ప్రకటన ద్వారా యవన్మందికి తెలియజేయుచున్నాను.

NUNE SUBBA RAO
Aadhar No: 6501 0962 2549
34-16-48/56, Vijayalaxmi Nagar
Mandapeta - 533308
Dr. B.R.Ambedkar Konaseema Dist.
Cell: 9989139999

ఇర్రిపాకలో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్టాపన



జ్యోతుల నెహ్రూతో మాట్లాడుతున్న ముద్రగడ

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని ఇర్రిపాక గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం జరిగింది. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ, యనమల కృష్ణుడు, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని, ప్రత్తిపాడు జనసేన ఇన్‌ఛార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, ప్రముఖులు హాజరయ్యారు.

'ఆసరా'తో మహిళల ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - కాజులూరు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా పథకం ద్వారా మహిళలు ఆర్థి కాభివృద్ధి సాధించాలని రాజ్య సభ సభ్యులు పిల్లి సుభాస్ చంద్రబోస్ అన్నారు. స్థానిక జడ్‌పి పాఠశాలలో బుధవారం ఎపిఎం అనిల్‌కుమార్ అధ్య క్షతన 4వ విడత ఆసరా పథకం చెక్కులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అనేక పథకాల ద్వారా మహిళాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలో 1500 గ్రూపులకు రూ.12,49,83,000లను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి చింతా అనురాధ, రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్య ప్రకాష్, జడ్‌పిటిసి సభ్యులు వనుం వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు నరాల సుబ్బరాజు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, East Godavari Division

Tenders invited from contractors for NIT No. 183 to 193/2023-24, Dt: 13-02-2024 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 11 works Est. cost of Rs. 3.40 Lakhs to Rs. 16.00 Lakhs.
Last date for receipt of tender Dt: 22-02-2024 upto 4.00 PM
__Note:__ For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
Sd/- **B.RADHAKRISHNAIAH**
Executive Engineer, APEWIDC, Kakinada

మహారాజశ్రీ కాకినాడ 4వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
__O.S. 10/2019__

__Between:__
దువ్వూరి వెంకట నాగ సూర్యకుమారి వగైరా **-వాదులు**
AND
The P and N Associates, rep. by its Managing Partner: పాతూరి సత్యనారాయణమూర్తి, వగైరా **-ప్రతివాది**
__To:__
6. పాతూరి తిరుపతిరావు, S/o. (late) సత్యనారాయణ మూర్తి, డో.నెం. 2-14-13/14, ఫ్లాట్ నెం. U/6, 5వ ఫ్లోర్, గీతాంజలి రెసిడెన్సీ, వెంకటనగర్, కాకినాడ.
7. బలుసు సూర్య అచ్యుతవాణి, W/o. సత్యం, D/o. (late) సత్యనారాయణమూర్తి, డో.నెం. 2-14-13/14, ఫ్లాట్ నెం. U/6, 5వ ఫ్లోర్, గీతాంజలి రెసిడెన్సీ, వెంకటనగర్, కాకినాడ. **-ప్రతివాదులు**

పై నెంబరు దావా వాదులు Specific Performance Registered Development Agreement dated 28-3-2009 ప్రకారం దావా దాఖలు చేసియున్నారు. మీకు ఎన్నిసార్లు కోర్టు నుండి సమన్లు పంపిన పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇందు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో వాయిదా **తేది. 01-3-2024 ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు మనవి చేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియగలరు.

డి.ఎల్.నరసింహరావు
ఎస్(డి) ఉమాదేవి, అడ్వకేట్స్
డోర్ నెం. 7-6-23/2, ప్రకాశం వీధి
రామారావుపేట, కాకినాడ
సెల్: 9948403332

__నోటీసు__
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
__O.S. No. 2 of 2017__

__Between:__
Palatla Veera Kumar & another ***...Plaintiffs***
AND
Pillarisetti Ratnamala & 3 Others ***...Defendants***
__To:__
__3rd Defendant:__ Pillarisetti Bharathi, D/o. Venkata Rangarao, aged 49 years, Employee, D.No. 22-66, Road No.2, Near National High School, R.K.Nagar, Malkajgiri, Medchal Malkajgiri District - 500047, Telangana. Medchal Malkajgiri PDJ Court Limits.
__4th Defendant:__ Pillarisetti Nagarjuna, S/o. Venkata Rangarao, aged 51 years, Employee, D.No. 22-66, Road No.2, Near National High School, R.K.Nagar, Malkajgiri, Medchal Malkajgiri District - 500.

పై నెంబరు దావాలో మరియు ఇంజక్షన్ పిటిషన్ I.A. No. 13 of 2017 లలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపినను మీకు అమలు కానందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం మీరు **ది. 26-2-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

సారా రామచంద్రరావు
సారా మురళీ శ్రీనివాస్
న్యాయవాదులు, సారావారి వీధి, పెద్దాపురం
పెద్దాపురం సెల్: 9885071506
14-2-2024 8555003100

వలసపాకలులో పంతం పర్యటన

ప్రజాశక్తి - కరప

వలస పాకలు గ్రామంలో జనం కోసం పవన్ - పవన్ కోసం మనం కార్యక్రమంలో జనసేన పార్టీ కాకినాడ రూరల్ ఇన్‌చార్జ్ పంతం నానాజీ పర్యటించారు. బుధవారం ఉమ్మడి కార్యాచరణలో భాగంగా స్థానిక జనసేన నాయకులు ఎమ్.శివ, వి నూకరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పంతం నానాజీ, టిడిపి నాయకులు దేవు వెంకన్న తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

మహిళలతో మాట్లాడుతున్న పంతం నానాజీ

SANDHYA INSTITUTE OF PHYSIOTHERAPY & REHABILITATION
A Unit of SIMS Group of Institutions, GUNTUR.
R.R.Road, KAKINADA-533001, Ph: 9581394444, 9703984444
ADMISSION NOTIFICATION (2023-24)

COURSE	ELIGIBILITY
MPT (Master of Physiotherapy)	B.P.T.
BPT (Bachelor of Physiotherapy)	Intermediate with Science Group